



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక


మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 20 ఎడిటర్ : పాలగోని రాజేష్ గురువారం13 -02-2025 పేజీలు : 8 వెల : 4-00

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

మిగతా 2లో

## అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు
- రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు
- మిగిలిన వారి కోసం మరోమారు కులగణనన

హైదరాబాద్,సూర్యటుడే న్యూస్

తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే.. మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది.



స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో



## అసత్యాల ప్రచారంలో ఆరితేరిన వైకాపా

- కావాలనే పథకాలపై దుష్ప్రచారం
- వైసిపి నేతల తీరుపై మండిపడ్డ మంత్రి

2లో



2లో

## కాల్‌మనీ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి

ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ కోట్లలో వసూలు

# నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

- తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
- ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
- రాజకీయ పార్టీలతో భేటీకి కుదరని ఏకాభిప్రాయం





2లో

## 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చండి

అప్పుడే ఓట్లు అడగడానికి రావాలి

బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి



2లో

# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

## మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

మిగతా 2లో



న్యూఢిల్లీ,సూర్యటుడే న్యూస్

ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది.

ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ డిఎస్పీ

ఎమ్మెల్సీ అభ్యర్థిగా తప్పుకునే చాన్స్



హైదరాబాద్,సూర్యటుడే న్యూస్

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధర్ ఇంకా నామినేషన్ ఉపసంహరించుకోలేదు.

ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన

- మిగతా 2లో పేజీలో

# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

- సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం
- 16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి
- 42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం
- చట్టబద్దత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం
- మీడియాకు వివరించిన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,సూర్యటుడే న్యూస్

తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం



కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం

మిగతా 2లో

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 13 ఫిబ్రవరి 2025

# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

(మొదటి పేజీ (తరువాయి)

చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం.

కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్నీ కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం.

మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఇసి

హైదరాబాద్,ఫిబ్రవరి12 స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజకీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మాత్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని.. కానీ అభ్యర్థిగా గుర్తించోద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటా ను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి , 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం.

# స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం

(మొదటి పేజీ (తరువాయి)

1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.

ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

## 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చండి

వేములవాడ,ఫిబ్రవరి12

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు కల్పించిన తర్వానే ఓట్లు అడగాలని బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓటు అడగాలని, 7500 కోట్లు ఫీజు రీయింబర్స్ ఇప్పించిన తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లు అడగాలన్నారు. నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో భాగంగా వేములవాడలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశలంఓ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ.. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 12 లక్షల 75 వేల పన్ను మినహాయింపు ఇచ్చింది..చాలా మందికి వేసులు బాటు లభించింది?60 ఏళ్ల నుండి కానిది మోడీ కి దక్కింది..ఒక్క ఉద్యోగికి లక్ష రూపాయలు లాభం ఉందన్నారు.60 సంవత్సరాల కాలంలో యువకులకు కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది?56 వేలు అకౌంట్ లో వేసిన తర్వాత ఓట్లు అడగాలని, ఫీజు రిమాంబర్స్ ఇప్పిస్తానే కాలేజి లు నడుస్తాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఉన్న విద్యా సంస్థలో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు వారి కనీస వసతులు కూడా లేవన్నారు. ఆరు గ్యారంటీ లు నెరవేర్చిన తర్వాత ఓట్లు అడగాలని ఆయన వ్యాఖ్యానించారు. దేశమంతా బీజేపీ వైపు ప్రజలు చూస్తున్నారని అంజిరెడ్డి అన్నారు.

## తిరుమల లడ్డూ కల్తీపై అబద్ధాల ప్రచారం

### సిట్ అరెస్ట్‌లను కూడా తప్పుదోవ పట్టిస్తున్న బాబు

### మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శలు



తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి12టీటీడీ టెండర్లలో ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ నలుగురిని సిట్ అరెస్ట్ చేసిన ఘటనను శ్రీవారి లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ ఆరోపణలకు ముడిపెట్టడం ఒక్క చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని మాజీ మంత్రి,వైఎస్సార్‌సీపీ నేత కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు.తాడేపల్లిగూడెం లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించారంటూ ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలు చేయడంపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా చంద్రబాబులో మాత్రం మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశంలో నిర్ధిష్టమైన ఆధారాలు లేకుండానే ఇష్టారాజ్యంగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్దికి ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల వైఫల్యాలను వైఎస్సార్‌సీపీ బయటపెడుతుందనే భయంతో చంద్రబాబు గత ఏడాది సెప్టెంబర్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు తల్లడిల్లేలా తప్పుడు ఆరోపణలు చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు కలిసాయంటూ ఒక పథకం ప్రకారం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు సెప్టెంబర్ 18వ తేదీన ప్రకటించారు. తరువాత సెప్టెంబర్ 25న కేసు నమోదు చేశారు. 26వ తేదీన రాష్ట్రప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. తరువాత దీనిపై సుప్రీంకోర్ట్ లో వ్యాజ్యం దాఖలైన నేపథ్యంలో సీబీఐ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటయ్యింది. నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశాన్ని సిట్ నిర్ధారించక ముందే ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా నిర్ధారించి తీర్పులు కూడా చెప్పేయడం దుర్మార్గం అని మాజీమంత్రి అన్నారు.

## అసత్యాల ప్రచారంలో ఆరితేరిన వైకాపా

అమరావతి,ఫిబ్రవరి12 కూటమి ప్రభుత్వంపై కుట్రతో కొందరు అన్ని కార్యక్రమాల పై దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావాలనే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణం పై లబ్దిదారులకు అన్యాయం చేసినట్టు ప్రతిపక్ష పార్టీకి చెందిన పత్రికలో అన్ని వక్రీకరణలు చేస్తున్నారని అన్నారు. రిజాయిండర్ ఇచ్చినా.. దాన్ని కూడా వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఘోరంగా హత్యకు గురైన వ్యక్తిని గుండె పోటుతో చనిపోయారని నమ్మించే ఓ పార్టీ పత్రిక నుంచి ఇంత కంటే ఎక్కువ ఊహించలేమని అన్నారు. వైసీపీ నిర్వాకం కారణంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన 1.0 కింద లబ్దిదారుల విషయంలో లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ డిఎస్పీ


(మొదటి పేజీ (తరువాయి)

రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సచివాలయానికి వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.


## కాల్‌మనీ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి

అమరావతి,ఫిబ్రవరి12 కాల్‌మనీ కేసులో సంచనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని కావలిలో మనీస్కాం వెలుగు చూసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ ఆగడాలు మీతిమిరిపోయాయి ఇప్పుడు ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. కావలిలో మనీస్కాం ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ రూ.వందల కోట్ల కుంభకోణాలను వెలుగులోకి వచ్చింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో మనీ స్కాంలు. మక్తల్, రాయచూర్, నరసరావుపేట, కాకినాడలో ఆర్థిక నేరాలువెలుగులోకి వచ్చాయి. కొన్నేళ్లుగా పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతూ కావలిలో మహబూబ్ సుభానీ మకాం వేసినట్లు పోలీసులు తెలిపారు.మక్తల్‌లో రూ.200కోట్లు స్వాహా చేసినట్లు మహబూబ్ సుభానీపై ఆరోపణలు వచ్చాయి. మక్తల్ ప్రాంత పీఎస్‌లలో మహబూబ్ సుభానీపై నాలుగు కేసులు నమోదయ్యాయి. ఏబీఎన్ కథనాలు చూసి కావలికి మక్తల్ బాధితులు చేరుకుంటున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డిని ఫోనులో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీహరి అభినందించారు. ప్రజలు మోసపోతున్న వైనాన్ని పసిగట్టి పోలీసులని అలెర్ట్ చేయడంపై కావ్యా కృష్ణారెడ్డిపై ప్రశంశలు కురిపించారు. కాగా.. కావలిలో భారీ మనీ స్కాం బయటపడింది. ప్రజల నుంచి రూ. 78 కోట్లు వసూలు చేసి మహబూబ్ సుభానీ పరారయ్యాడు. ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి చొరవతో ఈ కుంభకోణం బహిర్గతమైంది.

## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి







సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
గురువారం 13 ఫిబ్రవరి 2025

## మల్ రెడ్డి రంగారెడ్డికిమంత్రి పదవి ఇవ్వాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 12 బ్రహీంపట్నం ఎమ్మెల్యే పేదల కోసం నిరంతరం పాటుపడే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలు 50 వేల మెజార్టీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిపించడం జరిగిం దని. అందులో మం చాల మండలం నుంచి భారీ మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు.పార్టీలో పనిచేసే కార్య కర్తలను ఎల్లప్పుడూ ఆదుకొని వారిని గుర్తించి నామినేటెడ్ పోస్టుల విషయంలో మంచాల మండలం నుంచి కూడా గిరిజన బిడ్డను అయిన నన్ను గుర్తించి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇవ్వడం కూడా జరిగిందన్నారు. త్వరలో జరగనున్న సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను కూడా గిరిజన ప్రాంతమైన బోడకొండలో ఎమ్మెల్యే చేతులమీదుగా జరిపిస్తామని చెప్పాడు. నిరంతరం ప్రజల సమస్యల మీద ఇబ్రహీంపట్నంని అభివృద్ధి చేసే వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి అని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వెంతానే స్పందించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

## గోదావరి హెూటల్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్.



షాద్ నగర్ సుర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 12): యువత స్వయం శక్తితో ఎదగాలి , యువత అన్ని రంగాలతో పాటు వ్యాపార రంగంలో సైతం రాణించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్ నగర్ బైపాస్ లోని కేశంపేట రోడ్ లో గోదావరి రెస్టారెంట్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు తిరుపతి యాదవ్, లక్కాకుల రమేష్, లతో కలిసి ప్రత్యేక పూజలు చేసి మిఠాయి తిని యజమానికి శుభం కలగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని నాణ్యమైన, వంటలను అందించి వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెంది ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు బాలరాజ్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్ (దంగు), ముబారక్, నడికూడా యాదగిరియాదవ్, బెంది దుశాంత్ రెడ్డి,, బస్వం, కొంకల చెన్నయ్య ,రంగయ్య గౌడ్, బొమ్మ అంజయ్య గౌడ్, డాకన్నగారి ప్రభాకర్, శ్రీధర్ రాజు, జర్నలిస్ట్ దర్శన్ గౌడ్, రిపోర్టర్ సుధాకర్, ఖదీర్, అనిల్ కుమార్ యాదవ్, సోలిపూర్ అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన శేఖర్ రెడ్డి

- రోడ్డు ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం

-మెరుగైన వైద్యం అందించాలి

-బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 12):. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో యాచారం మండల పరిధిలో మేడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిగురింత శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులతో మూడు రోజుల క్రితం హైదరాబాదు నుండి తన నివాసానికి వస్తుండగా మార్గమధ్యంలో గునుగల్ గేటు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది అని తెలిసిందే

. బుధవారం ఆయన హైదరాబాద్ లో సాగర్ కాంప్లెక్స్ బృంగి ఆసుపత్రిలో బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి తీవ్ర గాయాలైన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈ ఘటన జరగడం చాలా దురదృష్టకరమని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల బర్డ్‌ఫ్లూపై అధికారుల అలర్టు

### చికెన్ తక్కువగా తినాలని సూచనలు

### ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే వాహనాల తనిఖీలు



హైదరాబాద్,ఫిబ్రవరి12(సూర్య టూడే): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోళ్ళకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకి మరణిస్తుందటంతో తెలంగాణ అధికారులు అలెర్ట్ అయ్యారు. తెలంగాణా ప్రజలు చికెన్ తక్కువగా తినాలని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే తెలంగాణాలో బర్డ్ ఫ్లూ లేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని అధికారులు సైతం చెప్తున్నారు. అయినప్పటికీ పలు జాగ్రత్తలు తీసుకుంటున్న తెలంగాణా ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ఆంధ్ర నుండి తెలంగాణకు వచ్చే సరిహద్దుల్లో తనిఖీలు పెంచింది. కోదాడ మండలం రామాపురం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఈ నెల 7తారీకు నుండి రాష్ట్ర బార్డర్ చెక్ పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బర్డ్ ఫ్లూ లేకపోయినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తించకుండ చర్యలు తీసుకుంటున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కోళ్ళ ఫారాలను సందర్శించి రైతులకు సూచనలు చేస్తున్నారు. దాణా తెచ్చే వాహనాలు సైతం శానిట్కైజ్ చేసి కోళ్ళ ఫారాలకు అనుమతిం చాలని, శానిట్కైజ్ చెయ్యకుంటే ఇబ్బంది వస్తుందని అంటున్నారు .ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదని పశుసంవర్ధక శాఖ డ్కెరెక్టర్ గోపి వెల్లడిరచారు. ఇప్పటివరకు అందిన వివరాల ప్రకారం ఇతర కారణాలతో కోళ్లు మరణించినట్టు ఆయన పేర్కొన్నారు. చికెన్ తినొచ్చా? అధికారులు చెప్తుందిదే తెలంగాణ రాష్ట్రంలో చికెన్ తినడం వల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో చికెన్ తినకూడదని తప్పుడు ప్రచారం జరుగుతుందని, ఆ ప్రచారాన్ని నమ్మవద్దని వెల్లడిరచారు.వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతి పైన రక్త నమూనాలను ల్యాబ్ కు పంపించామని, అవి ఇతర కారణాలతో మృతి చెందినట్లు తేలిందని ఆయన అన్నారు బర్డ్ ఫ్లూ పై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడిరచారు.

## ఘనంగా సంతు శిరోమణి గురు రావిదాస్ మహారాజ్ జన్మదిన వేడుకలు

- ఆయన సామాజిక సాధువు, కవి
-చమర్ కుటుంబానికి చెందిన వ్యక్తి
-ఆధ్యాత్మిక సమానత్వానికి ప్రతీక



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 12):. శ్రీ సంత్ శిరోమణి గురు రవి దాస్ 648వ ఘనంగా జయంతి వేడుకలను ధర్మస్థల్ కొంగర కాలన్ లో నిర్వహించారు. బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశ బహుజన ప్రవక్త, బాబా సాహెబ్ అంబేద్కర్, మన్యవార్ కాన్సిరాం, రాజకీయ సామాజిక నిర్దేశకులని అన్నారు. భారతదేశంలో సామాజిక, న్యాయం, ఆధ్యాత్మిక సామానత్వానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుడు అని గుర్తు చేశారు. చమార్ కులంలో జన్మించి, కుల బానిసత్వం నుండి విముక్తి పొందాలని అన్నారు. ఆయన శాస్త్రాలను పురాణాలను మూఢనమ్మకాలను ఆచారాలను వదిలి పెట్టాలని సూచించారు. ఆయన ఒక కవి, సామాజిక సాధువు, కులం లింగం బేధం లేకుండా తొలగించాలని ఆధ్యాత్మిక స్వేచ్ఛను సాధించడమే ఏకైక లక్ష్యం అన్నారు. సమాజంలో సామానత్వం కోసం బోధనలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సంత్ గురు రవిదాస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జి రాజు, వైస్ చైర్మన్, ఎం దామోదర్, ధర్మ ప్రచారక్, డాక్టర్ కిషోర్ కుమార్, బోస్ పల్లి ప్రతాప్, ఇబ్రహీంపట్నం జేఏసీ అధ్యక్షులు కంబాలపల్లి భాస్కర్, జేఏసీ నాయకులు, బండి మీద కృష్ణ, జెసి ఉపాధ్యక్షుడు, పల్నాటి యాదయ్య, బోడ అబ్బయ్య, మంచాల్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పల్లాటి సుధాకర్, బోడ కృష్ణ, జోగు అంజయ్య, కుంటి అంజయ్య, శివకుమార్, కనుకుర్తి శ్రీనివాస్, సతీష్, మంగళవారం నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మానవత దృక్పధతో హార్దిక సహాయం



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 12) :కేశంపేట మండల కేంద్రంలో బింగి చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కి మరియు తలసాని పవన్ కుమార్ రెడ్డి కి గ్రామ నాయకులు తెలుపగా వారు మానవత దృక్పధతో వెంటనే స్పందించి హార్ధిక సహాయం నగదు బుధవారం మృతునికుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర, గణేష్, శ్రీధర్, అన్నయ్య, శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## నెల్వలపల్లి గ్రామం పేరుకే పైలెట్ ప్రాజెక్టు, మోడల్ విలేజీ, అందని ఆరు గ్యారేంటీలు, 66 హామీలు

- నెల్వలపల్లి గ్రామ నాయకులు గొడ్డటి మధు యాదవ్.



నెల్వలపల్లి సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 12
కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంచుకున్న మోడల్ విలేజుల్లో అందని పథకాల గురించి విలేకరుల సమావేశంలో నెల్వలపల్లి గ్రామ నాయకులు గొడ్డటి మధు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను, ఆరు గ్యారేంటిలను నెరవేర్చడానికి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకోవడం జరిగింది. చింతపల్లి మండలంలో మా గ్రామం నెల్వలపల్లిని పైలెట్ ప్రాజెక్టు కింద సెలెక్ట్ చేశారు. మా గ్రామానికి 2025 జనవరి 26 వ తేదిన దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ వచ్చి గ్రామ సభ మీటింగ్ లో నూతన రేషన్ కార్డు అలాట్ మెంట్ అయిన 116 మంది పేర్లను చదివారు. మీసేవ లో రేషన్ కార్డు సైట్ లో చూస్తే ఒక్క రేషన్ కార్డు కూడా చూపించడం లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 104 మంది పేర్లను ఎమ్మెల్యే చదివి వినిపించగా ఉన్నత అధికారులు మాత్రం మీ గ్రామానికి 10 నుండి 15 మధ్య ఇళ్లు వస్తాయని అంటున్నారు. 24 మంది రైతు కూలీలకు ఆత్మీయ భరోసా అని 12,000 సంవత్సరానికి అని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. కానీ కొంతమంది రైతు కూలీల అకౌంట్ లలో డబ్బులు పడలేదు. అదేంటి అని ప్రశ్నిస్తే మాకు మాత్రం ఏం తెల్సు గవర్నమెంట్ చెప్పిందే మేము చేస్తాం అని అధికారులు చేతులు దులిపేసుకుంటున్నారని అన్నారు. మీ గ్రామానికి 116 రేషన్ కార్డులు, 104 ఇందిరమ్మ ఇళ్లు లు, 24 ఆత్మీయ భరోసాలు, 635 రైతులకు రైతు భరోసా వచ్చినాయని స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ చెప్పారు. మరి ఇప్పుడు అధికారుల మాటలు నమ్మాలా, లేక ఎమ్మెల్యే మాటలు నమ్మాలా, ఇప్పుడు అధికారులు మళ్ళీ అప్లికేషన్ పెట్టుకోమని అంటున్నారు. స్థానిక ఎన్నికలు వుండడం వల్ల పైలెట్ ప్రాజెక్టు అని, తరవాత మిగిలిన గ్రామాలకు కూడా ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నది తప్ప ఇచ్చిన హామీలను కనీస వసతులను తీర్చలేక పోతున్నది. కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే జనవరి 26 న పత్రిక ముఖంగా మాట్లాడినట్టుగానే 116 కొత్త రేషన్ కార్డులను, 104 మందికి ఇళ్లులను, 24 మంది రైతు కూలీలకే కాకుండా అర్హులైన రైతు కూలీ లకు కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని గొట్టటి మధు యాదవ్ డిమాండ్ చేయడం జరిగింది.

## డాన్ బోస్కో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ విదేశీ పర్యటన



చండూర్ ఫిబ్రవరి 12 (సూర్య టుడే):
స్థానిక డాన్ బోస్కో కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేశ్ అంతర్జాతీయ డాన్ బోస్కో మహా సభలు (29వ జనరల్ చాప్టర్) ఇటలీ లోని ట్యూరిన్, రోమ్ నగరాలలో జరగబోయే వాటిలో పాల్గొనేందుకు గాను వెలుచున్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి రెడ్డి, ఆద్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు ఫాదర్ రాజేశ్ కి శుభాకాంక్షలు తెలియచేసారు.

ఫాదర్ మాట్లాడుతూ డాన్ బోస్కో సంస్థలు ప్రపంచం లో నేడు 147 దేశాలలో యువతకు విద్యా, సామాజిక , సాంస్కృతిక సేవలను అందిస్తూ ఎంతో మందికి చేయూతను అందిస్తుందని ఈ నెల 16వ తేదీ నుండి జరగబోయే అంతర్జాతీయ మహా సభలలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టమని ముందు ముందు ఈ సంస్థ ద్వారా చండూర్, నల్లగొండ జిల్లా లో విస్తృత మైన సేవలు అందించుటకు కృషిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ఆద్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

- సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా
- రెండు, మూడు రోజుల్లో నియామకం
- నెలకు రూ.నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్న సర్కారు




హైదరాబాద్,ఫిబ్రవరి12(సూర్య టూడే):తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో..

లేదో.. అన్నది వేచిచ డాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరం దరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలి చ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా పని చేస్తామంటూ ధ్రువీకరిం చాలని విద్యాశాఖ కోరింది.

ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలి పారు.

అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.

## తుప్పరి యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఏ ఐ టి యు సి నాయకులు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 12): గ్రామపంచాయతీ కార్మికుడు తుప్పరి యాదయ్య మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన టంగుటూరి నరసింహారెడ్డి బుద్ధుల జంగయ్య ఫరూక్ నగర్ మండలం వెల్జెర్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడు తుప్పరి యాదయ్య 6 నెలల క్రితం కరెంటు బల్బులు వేసే నిమిత్తమై కరెంటు పోల్ ఎక్కి జారి కింద పడడంతో వెన్నుముక విరిగి మంచానికి పరిమితమయ్యారు రోజురోజుకు ఆరోగ్యం చినిచడంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రిలో చేర్పించడంతో మంగళవారం మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టీ యూ సీ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్యలు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుప్పరి యాదయ్య గత పది సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికునిగా మల్టీపర్పస్ బేసిక్ లో పనిచేశాడు అతను గ్రామపంచాయతీ కరెంటు పోల్ కు బలుపులు ఏసే నిమిత్తమై కరెంటు పోల్ ఎక్కి జారిపడి వెన్నెముక విరిగిపోయిందని అతను ఆరు నెలలుగా మంచానికి పరిమితమై ఉండి ఆరోగ్యం చినించడంతో గాంధీ ఆసుపత్రికి వైద్య నిమిత్తం తీసుకుపోవడంతో ఆస్పత్రిలోనే మరణించాడని వారు తెలిపారు అతను ఆరోగ్యంగా ఉన్నప్పుడు గ్రామపంచాయతీ పరిధిలో చాకిరి చేయించుకుని ఆన్ డ్యూటీ లో అతను కిందపడి మంచానికి పరిమితమైతే పట్టించుకునే నాధుడు లేక చనిపోయాడని దానికి కారణం గ్రామపంచాయతీ అధికారులు మండల అభివృద్ధి అధికారులదేనని వారన్నారు చాలీచాలని వేతనాలతో మురికిలో పనిచేస్తూ కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు గు డిమాండ్ చేస్తున్నాము కార్మికునికి ఇన్సూరెన్స్ చేయిస్తే వాళ్ళ కుటుంబానికి ఆధారం ఉండేదని అది చేయించకపోవడం వలన నేడు వారి కుటుంబం రోడ్డున పడాల్సిన అవసరం వచ్చిందని దీనికి కారణం గ్రామపంచాయతీ అధికారు లేదని వారు మండిపడ్డారు గ్రామపంచాయతీ కార్మికులకు పీఎఫ్ లేదు ఈఎస్ఐ లేదు కనీస వేతనం లేదు అయినా వారు పని చేయాలి. ఫ్యాన్ కింద కూర్చొని ఉద్యోగాలు ఎలుగపెట్టే వారికి వేలాది లక్షలాది రూపాయలు మురికి పాకి పని చేసే వరకే మో 9500 ఇదెక్కడి న్యాయం కనీస వేతన చట్టం ప్రకారం వారికి నెలకు 26000 ఇవ్వాల్సిందేనని అన్నారు. యాదయ్య కుటుంబానికి మట్టి ఖర్చులకోసం పదివేల రూపాయలు తక్షణమే ఇవ్వాల్సి ఉన్న ఇవ్వలేకపోయారని వెంటనే ఆ డబ్బులను వారి కుటుంబానికి ఇవ్వాలని వాళ్ళ భార్యకు గ్రామపంచాయతీ కార్మికులుగా తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు అధికారులు హెచ్చరించారు.

## చండూర్ లో విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో ప్లాటినం జూబ్లీ వేడుకలు



చండూర్ ఫిబ్రవరి 12 (సూర్య టుడే):

చండూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో 1104 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు జరిగినాయి. జిల్లా నాయకత్వం పిలుపుమేరకు చండూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో చండూరు 1104 యూనియన్ మండల అధ్యక్షుడు యం.డి.షజ్జు పాష 1104 యూనియన్ జెండా ను ఆవిష్కరించినారు. అనంతరం నల్లగొండ డివిజన్ కోశాధికారి యం.డి.షరీఫ్ పాష కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి విద్యుత్ సంస్థ లో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయించి కార్మిక సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడి ఎందరో కార్మికుల జీవితాలలో వెలుగు నింపిన యూనియన్ అని అలాంటి ఘన చరిత్ర కలిగినటువంటి మన యూనియన్. 74 వ వసంతం పూర్తి చేసుకొని 75 వ వసంతం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు జరుపుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లేషం, ముత్యంరెడ్డి, చంద్రమౌళి, వెంకన్న, గోవర్ధన్, సురేష్ రెడ్డి, సైదులు, హరిలాల్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో అబ్బురపరిచిన గాంధీజీ విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవం

- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ...
- ఘనంగా గాంధీజీ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు
- స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం
- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు









నాంపల్లి సూర్యా టుడే తేదీ 12:02:2025

విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నాడు గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో నాంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో జరిగిన సీఎం కాన్వాయ్ లో సీఎం మరియు మంత్రులు నిజంగా నాంపల్లికి వచ్చారా అని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. మంత్రులుగా నటించిన విద్యార్థులు త్వరలోనే నాంపల్లిలో బస్టాండ్ ఏర్పాటు, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెండు వరుసలలో ప్రధాన రోడ్లు లైటింగ్ తో ఏర్పాటు అవుతాయని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా వర్షిత్, డిప్యూటీ సీఎం గా వరుణ్ తేజ్, ఆర్థిక శాఖ మంత్రిగా ధనలక్ష్మి, విద్యాశాఖ మంత్రిగా షేల్ హుమేరా తబసుమ్, సినిమా ఆటోగ్రఫీ మంత్రిగా ధనుష్, వ్యవసాయ శాఖ మంత్రిగా కార్తీక్, ఎమ్మెల్యేలుగా వరుణ్, విగ్నేష్, కలెక్టర్‌గా నాఫిజా రుక్సానా, డీఈవోగా శ్రీజ, డిఎస్పీగా వినయ్ రెడ్డి, సీఐగా నరేందర్, కరస్పాండెంట్ గా వైష్ణవి, ప్రిన్సిపాల్ గా ఎం. శివ, డైరెక్టరుగా రెహమాన్, స్పీకర్ గా కావ్య, ప్రతిపక్ష నాయకులుగా యశ్వంత్ శర్మ, అరవింద్, మణికంఠ, ఎస్పైగా హరీష్ తమ తమ పాత్రలను పోషించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గమ్యం చేరాలంటే విద్యార్థికి చదువే ఒక ఆయుధం

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్.**





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 12

చింతపల్లి మండల పరిధిలోని గోడుకొండ్ల వీటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి వాటిని సహకారం చేసుకోవాలంటే కష్టపడి ఇష్టంగా చదివి పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని మనం గమ్యం చేరాలంటే మనకున్న ఆయుధం చదువని అందుకోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం సంతోషకరమని పాండురంగారావు ధనికుడు కాదు అలానే ఉద్యోగం లేదు కానీ తనకున్న ఆలోచన ఆశయం ఆయన నడిపిస్తుందని నల్లగొండ రంగారెడ్డి మేడ్చల్ హైదరాబాద్ లాంటి జిల్లాలో కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ఆన్లైన్ గేమ్ లకు ఇతర విష సంస్కృతికి దూరంగా ఉంటూ తల్లిదండ్రుల శ్రమను వృధా పోకుండా పాఠశాలకు గ్రామానికి విద్యను బోధించే గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా జీవితాన్ని మలుచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు నేటి సమాజంలో చాలామంది చెడుకు తొందరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. వాటన్నిటిని నియంత్రించాలంటే విద్యార్థి దశ నుండే మనం మారుతూ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత విద్యార్థుల పైన ఉందని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ విద్యాభివృద్ధి తో పాటు సామాజికపరమైన అంశాల పైన సమాజాన్ని చైతన్యవంతం చేయాలని ప్రయత్నం విలువైందని భవిష్యత్తులో పాండురంగారావు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి వ్యవస్థ మార్పు కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సేవలు కొనసాగాలని అన్నారు. విద్యార్థులు వారికి నచ్చిన రంగానించుకొని అందులో విజయం సాధించే విధంగా ప్రయత్నం చేయాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు, చింతపల్లి మండల మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్ చేతుల మీదగా విద్యార్థులకు లాస్ట్ రివిజన్ బుక్ అందించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాఠశాలకు అన్ని విధాలుగా తనవంతుగా ప్రోత్సాహం అందిస్తున్న మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 13 ఫిబ్రవరి 2025

# మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానాలకు రంగం సిద్ధం

- నాలుగేళ్లు గడుస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీ పావులు
-పరిస్థితులకనుగుణంగా నిర్ణయం
-మాజీ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్,ఫిబ్రవరి12 జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి కావడంతో ఏ క్షణంలోనైనా మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ప్లాన్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జీహెచ్ఎంసీ రాజకీయాలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాసంపై నిర్ణయం ఉంటుందని చెప్పారు. నెంబర్ గేమ్‌ను బట్టి మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం ఉంటుందని తెలిపారు. బీసీ మూవ్‌మెంట్ తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉందని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన కులగణన సర్వేలో చాలా తప్పులు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్ చేసిన సర్వేలో బీసీలు 51శాతం మంది ఉన్నారన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు 90 శాతం మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా పిల్లలున్నారని చెప్పారు. రాష్ట్రంలో 60 లక్షల మందికి లెక్కలు లేవన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే బీసీలు ఒప్పుకోరని చెప్పుకొచ్చారు. పునర్విభజన జరిగితే అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు తెలంగాణకు తగ్గుతాయన్నారు. ప్రభుత్వం రీసర్వే చేస్తే కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొంటారని స్పష్టం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాక రేవంత్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

# 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా రెండు, మూడు రోజుల్లో నియామకం

నెలకు రూ.నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్న సర్కారు



హైదరాబాద్,ఫిబ్రవరి12 తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చునప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ–2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా. వీరికి వేతనం కింద నెలకు రూ.31,030 చొప్పున చెల్లించనున్నట్లు తెలిపారు. కానీ ఆ తర్వాత అతీగతీ లేకుండా పోయింది. మళ్లీ దాదాపు రెండు నెలల తర్వాత ఆ ప్రస్తావన మళ్లీ తెరపైకి వచ్చింది. తాజాగా డీఎస్సీ బాధితులందరి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టు విధానంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)గా పని చేస్తామంటూ ధ్రువీకరించాలని విద్యాశాఖ కోరింది. ఇందుకు 1382 మంది అంగీకరించారు. నియామక పత్రాల అందజేతకు సీఎం రేవంత్‌రెడ్డి నెల రోజుల క్రితమే ఆమోదం తెలిపారు. అయితే కొందరు హైకోర్టును ఆశ్రయించగా.. ఉద్యోగాలు ఇవ్వడంపై జాప్యం నెలకొంది. తాజాగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చేందుకు ఎట్టకేలకు సిద్ధమైంది.

# బాలికల స్వీయ రక్షణకు కరాటే శిక్షణ (సెల్ఫ్ డిఫెన్స్)

**ముఖ్యఅతిథి జోనల్ సెక్రటరీ పి.డి సుశాల**




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 12 జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నంలో గత మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కరాటే లోని మెలకువలు నేర్చుకుని వివిధ రకాల బెల్ట్ లు పొంది ఇన్స్ట్రక్టర్లుగా అర్హత సాధించిన విద్యార్థినిలను అభినందించిన జోనల్ సెక్రెటరీ (పి.డి)సుశాల. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసమాజంలో ఎదురయ్యే ఘటనలు ఎదుర్కొనేందుకు. బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం. ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రయోగాత్మకంగా శిక్షణను ప్రారంభించి, జిల్లా వ్యాప్తంగా ఎంపీక చేసిన పాఠశాలల్లో బాలికలకు కరాటేలో శిక్షణ ఇస్తున్నారని అన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు వారంలో మూడుసార్లు కరాటే శిక్షణను ఇస్తున్నారు. ఇప్పటికే కొన్ని పాఠాశాల్లో శిక్షణ పూర్తికాగా, మరికొన్ని పాఠశాలల్లో పూర్తి కావొస్తోంది. బాలికలు అధికంగా ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి మూడు నెలలు పాటు బాలికలకు కరాటేలో శిక్షణ ఇచ్చేందుకు శిక్షణ పొందిన ఇన్ స్కేటర్ బాలికలు నేనావత్ పూజ, కెతావత్. వెన్నెల, వర్ధ్య కీర్తి, ఎం.డి మాధిహా, కేతావత్ సానియా, ఇస్లావత్ షర్మిల, మరుషా, వైశాలి తదితర విద్యార్థుల ప్రతిభను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరు ఇకనుండి ఇన్స్ట్రక్టర్లు( శిక్షణ ఇచ్చేవారు) గా కొనసాగ వచ్చున్నారు. బాలికలకు కరాటేలో శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్లకు గౌరవ వేతనంగా నెలకు రూ 5 వేల చొప్పున. కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తోందని, ఈనేపథ్యంలో ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు బాలికలకు మూడు నేలల పాటు ఇచ్చే శిక్షణలో జూడొ,కరాటే, కేట్ కరాటే, ఫైట్ కరాటే, వారే బాక్, ఆర్చరీ శిక్షణ, యోగ, సెల్ఫ్ డిఫెన్స్ కు మెలకువలు - శిక్షణ. ఇస్తున్నామని కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ కుమార్ అన్నారు. గతంలో చాలా పాఠశాలల్లో శిక్షణ తీసుకున్న కొన్ని పాఠశాలల్లో బాలికలు బ్లాక్, రెడ్,గ్రీన్ బెల్టులు సాధించి, ఇన్స్ట్రక్టర్లు గా అర్హత పొందారని గ్రాండ్ మాస్టర్స్, కరాటే శిక్షకురాలు వందిని, అశోక్



కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్ మండల కేంద్రములో అంగన్వాడీ కేంద్రాలను విజిటింగ్ చేసిన - అధికారులు



చండూర్ ఫిబ్రవరి 12 (సూర్య టుడే): మంగళవారం రోజు మునుగోడు ప్రాజెక్టు లో భాగంగా గట్టుప్పల్ మండల కేంద్ర ములో ఒకటో సెంటర్ రెండో సెంటరు మూడో సెంటరు డిడబ్ల్యూఓ మేడమ్ విజిటింగ్ చేయడం జరిగింది. ప్రీస్కూల్ యాక్టివిటీస్ గురించి, సెంటర్ ని నీట్ గా ఉంచాలని, మెనూ ప్రకారం వంట చేయలని చెప్పారు. ఫుడ్డు ఎక్స్పైరీ డేట్ ఎప్పటికప్పుడు తనిఖీ చేయమని, ప్రీస్కూల్ పిల్లలు హాజరు పెంచుకోవాలని చెప్పారు. శామ్ పిల్లలను, వంటలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ మేడమ్, ఎసిడిపిఓ మేడమ్, సూపర్వైజర్స్, పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో కొనసాగుతున్న అక్షరాభ్యాస కార్యక్రమాలు




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతి ఫిబ్రవరి 12 చింతపల్లి మండలం ధైర్య పురి తండా అంగన్వాడీ కేంద్రంలో బుధవారం నాడు సిడిపిఓ సక్కుబాయి హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా 3 నుండి 6 సం " పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకురావాలని,చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వాలని, వారి సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని సూచన చేశారు. అనంతరం కుర్మేడు అంగన్వాడి సెంటర్ ఒకటి, రెండు సెంటర్లను తనఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్వతీ, అంగన్వాడి టీచర్ సంతోష, దురేశ, వెంకటమ్మ, ఆశ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయం (ఆర్టీఏ) దారి కంపు కంపు. .?




షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 12) : షాద్ నగర్ పట్ట ణంలోని( ఆర్టీఏ) అధి కారి కార్యాలయం కు రోజు ఎంతోమంది వాహ నాల రిజిస్ట్రేషన్ ల కోసం డ్రైవింగ్ లైసెన్స్ కోసం తదితర పనుల కోసం వెళుతుంటారు. వెళ్లేదారిలో కంపు ,కంపు, ముక్కులు పగిలిపోయే విధంగా వాసన వెలువడుతుంది. ముక్కు మూసుకొనిపోవాల్సిందే..? ఆఫీసుకు, కాలనీలకు పోయే దారిలో కొందరిని విచారించగా ఎవరు అడుగుతారు.. ఎవరు ఈ కంపు తీసి వేస్తారు. ఈ కంపు భరించలేము ఈ వాసన తో ముక్కులు పగిలిపోతున్నాయి అడిగేవారు ఎవరు.. చేసేవారు ఎవరు అంటూ ఏలనగా మాట్లాడుతూ... విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే ఈ చెత్తాచెదారం చికెన్ వ్యర్థాలను కూలిపోయిన వ్యర్థాలను తీసివేస్తారని పలువురు కోరుతున్నారు.

# ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులతో డిసిపి సునీత రెడ్డి ముఖాముఖి




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 12 రైతులు తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భూ బాధితులకు మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి సూచించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు ఆధ్వర్యంలో ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన యాచారం మండలంలోని మేడిపల్లి నక్కర్త,కుర్మిద్ద,నానక్ నగర్, తాడిపర్తి గ్రామాల రైతులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ... రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఈరోజు సమావేశం ఏర్పాటు చేశామని,రైతుల తమ భూములు కోల్పోతున్న తరుణంలో ఆందోళన వ్యక్తం చేయడం సహజమని, తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు శాంతియుతంగా చేసుకోవాలని తెలిపారు. అశాంతికి తావు ఇవ్వకూడదని, రాచకొండ సీపీ సుదీర్ బాబు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ దిష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని, తప్పుడు విధానంలో వెళ్ళొద్దని, ఏ రైతు కూడా ఇబ్బంది కలగకుండా తాము చూసుకుంటామని తెలిపారు.రైతుల నుంచి అభిప్రాయాన్ని సేకరించడం జరిగిందని, ఈ విషయంలో తనకు అవగాహన ఉన్నప్పటికీ రైతుల నుంచి నేరుగా మాట్లాడితే వారి సాధకబాధకులు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు చేసే ధర్నాలు శాంతియుతంగా జరగాలని సూచించారు. ఫార్మాసిటీని ప్రభుత్వం రద్దు చేసినందున తమభూమి తమకు తిరిగి ఇప్పించాలని ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు సభలో రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కేపీవీ రాజు,గ్రీన్ ఫార్మా పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణంరాజు ఇబ్రహీంపట్నం సీఐ జగదీశ్వర్, యాచారం సీఐ నర్సింహ్మా రావు, నాలుగు గ్రామాల ఫార్మా భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# పల్లె పోరుకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలందరు సిద్ధం కావాలి



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 12 స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అవసరమైన కసరత్తు చేస్తుంది. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల ప్రక్రియకు కార్యకర్తలను సిద్ధంగా ఉండాలని విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. తదనంతరము బూతు స్థాయి సమావేశం నిర్వహించి, గెలుపే ద్యేయంగా పనిచెయటానికి కార్యకర్తలని సిద్ధం ఉండాలని బిజెపి పార్టీ శ్రేణులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధ్యక్షులు గొదల శేఖర్ రెడ్డి, మాజి ఎంపీటీసీ దొండ విష్ణు వర్ధన్ రెడ్డి, రమణారెడ్డి, రావుల మల్లేష్, జి. సత్యనారాయణ, ఎం. సత్యనారాయణ, కె. సత్యనారాయణ గారు కె. నర్సింహ్మ, కె.కృష్ణా డి.నర్సింహా పి. మహేందర్ మరియు గ్రామ పెద్దలు మరియు బూతు కమిటీ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది

సూర్య తెలుగు దిన పత్రిక
గురువారం 13 ఫిబ్రవరి 2025

# సంపాదకీయం

## కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు !

ఏ రోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్దరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజాంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కలుఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్దరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే

ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది.

దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్దిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అసరం.

# పంచాయితీ ఎన్నికల వేళ కులాల బుజ్జగింపులు

## బిఇ, ఎస్సీలను దువ్వతున్న రాజకీయపార్టీలు- చట్టపరంగా సీట్లు ఇచ్చే ధైర్యం చేస్తాయా అన్నదే సమస్య




హైదరాబాద్,ఫిబ్రవరి12

తెలంగాణలో పంచాయితీ ఎన్నికల వేళ కుటగణన చిచ్చురేపుతోంది. పార్టీపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు. అన్ని పార్టీలు ఇలాగే చేయాలన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టాలని బిజెపి, బిఆర్ఎస్ చేసిన డిమాండ్ ముందుకు రాలేదు. సుప్రీం తీర్పు మేరకు రిజర్వేషన్లు 50శాతం మించరాదు. దీంతో బిల్లు పెట్టే ప్రసక్తి ఉండదు. కానీ రాజకీయంకోసం బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఇప్పుడు అదే నినాదంతో ఊరూవాడా ఊరేగుతోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టింది. అది ఏ మేరకు చట్టబద్ధతతో, ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో కాలమే చెప్పాలి. ఇప్పటికే ఓట్ల కోసం బిసి లెక్కలు వేసిన కర్ణాటక, బీహార్, ఎపి రాష్ట్రాలు బిసి జనాభాకు కొత్తగా చేసిందేమీ లేదు. కేంద్రం చొరవలేకుండా జనాభా లెక్కలకు విలువ లేదని రాష్ట్రాలకు కూడా తెలుసు. జనాహభా లెక్కల ద్వారానే బిసిల లెక్కలు తేల్చాలన్న డిమాండ్ కూడా ఉంది. ఎస్‌సి రిజర్వేషన్లలో విభజనను రాష్ట్రాలు చేసుకో వచ్చని సుప్రీం కోర్టు తేటతెల్లం చేసింది. దీంతో తెలంగాణలో ఓ అడుగు ముందుకు పడింది. అయితే అది సమగ్రంగా లేదని తాజాగా మందకృష్ణ అంటున్నారు. ఎబిసిడి వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు 2024లో సుప్రీం ఈ మాట చెప్పినా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్కటి కూడా రిజర్వేషన్ల అంశంపై చర్చించడం లేదు. ఆయా రాష్ట్రాల్లో ఒత్తిడి కూడా కనిపించడం లేదు. తెలంగాణలో మాత్రమే ప్రభుత్వం అధ్యయన కమిటీని వేసి, 60 రోజుల్లో దళిత ఉపకులాల లెక్కల నివేదిక ఇవ్వాలని అక్టోబర్ 2024లో ఏకసభ్య కమిషన్ నియమించింది. నివేదిక రావడంతో అసెంబ్లీలో దీనిని ప్రవేశ పెట్టారు. ఆమేరకు రిజర్వేషన్లు ప్రకటించారు. తెలంగాణలో బిసిలను, మాదిగలను మచ్చిక చేసుకునే ప్రయత్నాల్లో బిజెపిక దూకుడు పెంచింది. వారికి తామే వారసులం అన్నరీతిలో ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా రాష్ట్రాలు ఎస్‌సి రిజర్వేషన్లను ఉపకులాలకు పంచవచ్చని సుప్రీకోర్టు చెప్పింది. తెలంగాణ ఈ విషయంలో రెండు అడుగులు వేసింది కాబట్టి ఆయా నేతలతో వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి అనే వ్యూహంలో ఉన్నాయి. అందుకే ఒకరికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి, మరొకరికి పద్మశ్రీ ఇచ్చింది. తెలివిగా బిసి ఉద్యమనేత కృష్ణయ్యకు రాజ్యసభను, ఎస్సీవర్గీకరణ కోసం పోరాడిని మందకృష్ణకు పద్మశ్రీని ప్రకటించింది. ఇది రాజకీయ లబ్దికోసంచేసిందే తప్ప ప్రేమతో చేసింది కాదు. ఒకరికి పద్మశ్రీ, మరొకరికి రాజ్యసభ పదవి కట్టబెడితే ఆయా నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాలకు లభించేదేమిటన్నదే ప్రశ్న. కులాల పరంగా వారికి న్యాయం చేయకుండా ఇలాంటి డ్రామాలు చేస్తున్నారు. ఇవ్వాళ్ళ ఈ గౌరవాలు ఇచ్చిన ప్రభుత్వం తమ డిమాండ్లను కూడా సానుకూలంగా పరిష్కరిస్తుందని భరోసా ఇవ్వగలరా. ఇప్పుడు బిసిలకు గాని, మాదిగలకు గాని వారి డిమాండ్లపై నిజాయితీగా పోరాడే కొత్త శక్తితో వీరు ముందుకు రావాలి. రాజకీయంగా సాధించే పటిమను ప్రదర్శించాలి. పంచాయితీ ఎన్నికల్లో ఆయా వర్గాలు తమ డిమాండ్లపై దృష్టి పెట్టి రాకీయ పార్టీల మెడలు వంచాలి.

# కేసులను తప్పదోవ పట్టించే యత్నం

## ఆరోపణలు, ఎదురుదాడలతో బిఆర్ఎస్ డ్రామా




హైదరాబాద్,నవంబర్12 మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు బిఆర్ఎస్ అన్ని వర్గాలకు ప్రాతనిధ్య పార్టీగా ప్రచారం చేసుకుంటోంది. రైతులపట్ల ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తోంది. వారి సమస్యలపై జిల్లాల వారీగా పోరాటాలు చేస్తోంది. ధర్నాలు చేస్తోంది. హాస్టళ్లలో పురుగుల అన్నం అని గగ్గోలు పెడుతోంది. బిసిలకు కాంగ్రెస్ ద్రోహంచేస్తోందని అంటోంది. జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని అంటోంది. గ్రామీణ వైద్యులకు అన్యాయం జరిగిపోయిందని వారి ధర్నలకు మద్దతు ప్రకటించింది. ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో సకల సమస్యలన్నీ కాంగ్రెస్ వల్లనే పుట్టుకు వచ్చాయని ప్రచారం చేసి, ఆయా వర్గాలను దువ్వే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గతంలో ప్రజల్లోకిరాకుండా, ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, తొమ్మదిన్నరేళ్లు నిరంకుశంగా పాలించిన బిఆర్ఎస్ ఇప్పుడు చిలకపలుకులతో బయలుదేరింది. ఓవైపు తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ ఏడాది రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని వలపోస్తున్నారు. అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు. గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకనో బిఆర్ఎస్ దూరంగా ఉంది. ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేందుకు అవకాశం ఉందని అంటున్నారు. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. అయనపై ఎసిబి విచారణ సాగుతోంది. మొత్తంగా అవినీతి కేసుల్లో బిఆర్ఎస్ నేతలు బయటపడతారా లేక విచారణతో కాలయాపన చేస్తారా అన్నది చూడాలి.

# మాఘ పౌర్ణమితో కుంభమేళాలో పుణ్యస్నానాలు



ప్రయాగరాజ్,నవంబర్12(ఆర్ఎన్ఎ): మాఘ పూర్ణిమ సందర్భంగా మహా కుంభమేళాకు లక్షలాది మంది భక్తులు పోటెత్తారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు తండోపతండాలుగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి దాదాపు కోటిమంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఇంకా లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. పౌర్ణమి ప్రత్యేక మైన రోజు కావడంతో లక్షలాదిగా తరలివచ్చారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యూపీ ప్రభుత్వం అప్రమత్తం అయింది. కట్టుదిట్టమైన భద్రత కల్పించింది. ఇంకోవైపు యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ స్వయంగా పరిస్థితుల్ని సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# అయోధ్య ప్రధాన పూజారి కన్నుమూత

## ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మృతి చెందినట్లు ధృవీకరణ

అయోధ్య,నవంబర్12 :అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి, అయోధ్య ధామ్ ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మహారాజ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. 83 ఏళ్ల వయసున్న పూజారి.. ఫిబ్రవరి 3న బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లక్నో సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతున్న ... ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆచార్య సత్యేంద్ర దాస్ ఈ నెల ప్రారంభంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయనను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సంతాపం తెలిపారు. బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ రామమందిరానికి పూజారిగా ఉన్నారు. బాలరాముడి



విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలోనూ సత్యేంద్రదాస్ కీలక పాత్ర వహించారు. అయోధ్య రామాలయం ప్రధాన పూజారి సత్యేంధ్ర దాస్ 20 ఏళ్ల వయస్సులోనే ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకున్నారు. సత్యేంద్ర దాస్ 34 సంవత్సరాలుగా శ్రీరామ జన్మభూమిలో ప్రధాన పూజారిగా పనిచే స్తున్నారు. ఆయన 1945 మే 20న ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ జిల్లాలో జన్మించారు. సత్యేంద్ర దాస్ తన గురువు అభిరామ్ దాస్ జీ ప్రభావంతో 1958లో అంటే 13 ఏళ్ల వయస్సులో సన్యాసం స్వీకరించారు. అప్పటి నుంచీ ఆయన తన ఇంటిని వదిలి ఆశ్రమంలో నివసించారు. నిర్వాణి అఖాడకు చెందిన దాస్, అయోధ్యలో అందుబాటులో ఉండే సాధువులలో ఒకరు. అయోధ్యతో పాటు, రామాలయంలో జరుగు తున్న పరిణామాలపై... దేశవ్యాప్తంగా అనేక మంది మీడియా వ్యక్తులకు అందుబాటులో ఉండే వారు. రామమందిర ఉద్యమం, ముందుకు సాగే మార్గంపై మీడియా అడిగిన అన్ని ప్రశ్నలకు దాస్ చాలా ఓపికగా సమాధానాలిచ్చేవారు. కూల్చివేత తర్వాత కూడా, దాస్ ప్రధాన పూజారిగా కొనసాగారు. రామ్ లల్లా విగ్రహానికి తాత్కాలికంగా ప్రతిష్టించినప్పుడు పూజలు చేశారు.




## ఇండియాలో టాప్ స్మాల్ బిజినెస్ ఐడియా ఇదే..




లోన్ చెల్లించే స్థోమత ఉండదు. కానీ ఇంటి దగ్గరే ఉంటూ ఏదైనా వ్యాపారం చేయాలనే ఆశ ఉంటుంది. అప్పు చేయకుండా చేతిలో ఉన్న కొంచెం డబ్బుతోనే జీవితంలో చిన్న స్థాయి వ్యాపారవేత్తగా స్థిరపడాలనే కోరిక మీలో ఉందా. మంచి ఆలోచన తెలిస్తే ఎంత కష్టమైనా పడేందుకు మేం సిద్ధం అనే ఆశయం ఉన్నవారి వారికోసమే ఈ బిజినెస్ ఐడియా. పెట్టుబడి కూడా వేలల్లోనే. డబ్బు పోతుందనే భయమూ లేదు. పెట్టుబడి పెట్టిన డబ్బు రెట్టింపు లాభాలతో తప్పకుండా మీ చేతికి తిరిగొస్తుంది. ఎందుకంటే, ఇండియాలో ఉన్న చిన్న వ్యాపారాల్లో ఇదే టాప్. మరి అదెంటో తెలుసుకోండి. బిజినెస్ కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం కూడా లేదు.దేశంలో చాలా మంది యువత గ్రామాల్లోనే నివసిస్తుంటారు. సాధారణంగా పల్లెటూళ్లలో వ్యవసాయమే ప్రధానంగా జీవించే కుటుంబాలే ఎక్కువ. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద చదువులు చదివినా ఉద్యోగం లభించడం కష్టంగా మారింది. ఒకవేళ దొరికినా ఆఫీసు పని ఒత్తిడి, టార్గెట్ల మధ్య నలిగిపోతూ ఉండేవాళ్లు ఏదైనా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూసుకోవాలని ఆశిస్తుంటారు. స్వయం ఉపాధి కోసం ఎదురుచూసే వారికి ఊళ్లో కాస్త స్థలం ఉంటే చాలు. వారికి మైక్రో ఫార్మింగ్ బెస్ట్ ఆప్షన్ అవుతుంది. ఎందుకంటే, నేడు ఎక్కువ మంది కల్తీ, రసాయనాలతో పండించిన పంటలు అనారోగ్యం పాలవుతున్నారు. పక్కా ప్లానింగ్ వేసుకుని ఈ బిజినెస్ స్టార్ట్ చేస్తే లాభాలు రావడం ఖాయం.

### మైక్రో ఫార్మింగ్ ప్రారంభించేందుకు కావలసినవి..

- మీ తాహతుని బట్టి రూ.30 వేల నుంచి రూ.లక్ష వరకూ పెట్టుబడి పెట్టుకోవచ్చు.
-ఎన్ని ఎకరాల్లో చేయాలనేది మీ స్థాయిని బట్టి నిర్ణయించుకోండి.
-స్థలం లేదు అనుకునే వారు మేడపై కూడా చేయవచ్చు.
 ముల్లంగి, బ్రోకలీ, పొద్దుతిరుగుడు, బఠానీలు, కొత్తిమీర, క్యాబేజీ, ఉసిరికాయ పంటలు
-లాభసాటిగా ఉంటాయి.
-మార్కెట్ విషయంలో స్థానికంగా ముందుగానే మాట్లాడి ఉంచుకుంటే మేలు.
- పెద్ద స్థాయిలో మార్కెట్ చేస్తున్నా, పురుగుల మందులు వినియోగిస్తూ లైసెన్స్ తప్పక తీసుకోవాలి.

## భారీ నష్టాల నుంచి కోలుకుని.. స్వల్ప నష్టాలతో ముగిసి..




వివిధ దేశాలతో అమెరికా వాణిజ్య యుద్ధాల కారణంగా, అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. స్టీల్, అల్యూమినియంతో పాటు ఇతర ఉత్పత్తులపై కూడా దిగుమతి సుంకం విధించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొగ్గు చూపుతుండడం, విదేశీ మదుపర్లు భారీగా అమ్మకాలకు దిగడం స్టాక్‌మార్కెట్ల సెంటిమెంట్‌ను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన సూచీలు బుధవారం ఉదయం కూడా అదే ధోరణిలో కొనసాగాయి. మధ్యాహ్నం తర్వాత కోలుకున్నాయి.

మంగళవారం ముగింపు (76, 293)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం వంద పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 950 పాయింట్లకు పైగా కోల్పోయి 75, 388 వద్ద ఇంట్రాడే కనిష్టానికి పడిపోయింది. అయితే మధ్యాహ్నం తర్వాత కోలుకుంది. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లు సాగించడంతో ఇంట్రాడే కనిష్టం నుంచి 1100 పాయింట్లు పైకి వచ్చింది. చివరకు 122 పాయింట్ల నష్టంతో 76, 171 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఉదయం 22, 800 కంటే కింద పడిపోయి ఆ తర్వాత కోలుకుంది. చివరకు 26 పాయింట్ల నష్టంతో 23, 045 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో ఏంజెల్ వన్, కామ్స్, సెయిల్, నాల్కో షేర్లు లాభాలను ఆర్జించాయి. ప్రెస్టేజ్ ఎస్టేట్, వొడాఫోన్ ఐడియా, గోద్రేజ్ ప్రాపర్టీస్, డీఎల్ఎఫ్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 131 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 76 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.89గా ఉంది.

# ఇంగ్లాండ్‌పై భారత్ సూపర్ విక్టరీ

- ఇంగ్లాండ్ ను వైట్ వాష్ చేసిన భారత జట్టు
- 142 పరుగుల తేడాతో విజయం
- 3-0 తేడాతో సిరీస్ కైవశం
- భారీ స్కోర్ నమోదు చేసిన భారత్
- తకంతో కదం తొక్కిన శుభ్?మన్ గిల్
- విరాట్, అయ్యర్ మెరుపు ఇన్నింగ్స్
- వన్డేల్లో కోహ్లి 73వ అర్ధ సెంచరీ పూర్తి




భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇండియా బ్యాటింగ్, బౌలింగ్ లో అదరగొట్టి 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఇంగ్లాండ్ జట్టును వైట్ వాష్ చేస్తూ సిరీస్‌ను 3-0 తేడాతో భారత జట్టు గెలుచుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ బ్యాటింగ్ కు దిగింది. భారత్ అద్భుతమైన బ్యాటింగ్ తో 50 ఓవర్లలో ఇంగ్లాండ్ ముందు 357 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.




భారీ టార్గెట్ లో బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. 357 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ను భారత బౌలర్లు చెడుగుడు ఆడుకున్నారు. ఆరంభం నుంచే ఇంగ్లాండ్ పై పట్టు సాధించి పరుగులు చేయకుండా అడ్డుకున్నారు. ఇంగ్లాండ్ కు మంచి ఆరంభం లభించింది. 11 ఓవర్లలో 2 వికెట్లకు 89 పరుగులు చేసింది. బెన్ డకెట్ దూకుడుగా ఆటను ప్రారంభించాడు కానీ, పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. అతను 22 బంతుల్లో 34 పరుగులు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఒక ఓవర్‌లో డకెట్ వరుసగా 4 ఫోర్లు కొట్టాడు. డకెట్ తన ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు కొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన బంతికి కెప్టెన్ రోహిత్ శర్మ అతన్ని క్యాచ్‌గా తీసుకున్నాడు. డకెట్ తర్వాత, ఫిలిప్ సాల్ట్ 21 బంతుల్లో 23 పరుగులు చేసి ఔటయ్యాడు. సాల్ట్ 4 ఫోర్లు కొట్టి అర్ష్‌దీప్ బౌలింగ్‌లో అక్షర్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. కుల్దీప్ యాదవ్ భారత్ కు మూడో వికెట్ అందించాడు. అతను టామ్ బాంటన్, జో రూట్ భాగస్వామ్యాన్ని కట్ చేశాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 46 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కుల్దీప్ బాంటన్ ను కేఎల్ రాహుల్ క్యాచ్ తో అందుకున్నాడు. బాంటన్ 41 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఆ తర్వాత లెజెండరీ బ్యాట్స్‌మన్ జో రూట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేశాడు. రూట్ 29 బంతుల్లో 24 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. 22 ఓవర్లలో 4 వికెట్లకు 139 పరుగులు చేసిన ఇంగ్లాండ్ ఆ తర్వాత కూడా భారత బౌలింగ్ ముందు నిలవలేకపోయింది. ఆ తర్వాత హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ లు రాణించడంతో ఇంగ్లాండ్ కష్టాలు మరింత పెరిగాయి. ఇంగ్లాండ్ స్కోరు 31 ఓవర్లలో 8 వికెట్లకు 179 పరుగులు చేసింది. మొత్తంగా బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా తలా 2 వికెట్లు తీసుకోవడంతో ఇంగ్లాండ్ జట్టు 214 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లాండ్ పై ఇండియా 142 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తో పాటు సిరీస్ మొత్తంగా పరుగుల వరద పారించిన భారత వైస్ కెప్టెన్ శుభ్ మన్ గిల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. అనతకుముందు మూడో వన్డేలో ఇంగ్లాండ్ కు 357 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఇంగ్లాండ్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 112 పరుగులు) సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లీ 52, శ్రేయాస్ అయ్యర్ 78, కేఎల్ రాహుల్ 40 పరుగులు చేసి జట్టు స్కోరును 350 దాటించారు. విరాట్ ఎట్టకేలకు తన హాఫ్ సెంచరీతో విమర్శలకు సమాధానం ఇచ్చాడు. వన్డేల్లో అతడికి ఇది 73వ అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ తర్వాత తాజా మ్యాచ్?లో కోహ్లీ అద్భుతమైన టచ్‌లో కనిపించాడు. రెండో వికెట్‌కు గిల్‌తో కలిసి కీలకమైన 116 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ ఇన్నింగ్స్‌లో 7 ఫొర్లు, 1 సిక్సు ఉంది. కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు విరాట్ వైట్?బాల్ ఫార్మాట్లో కమ్?బ్యాక్ ఇవ్వడం భారత్?కు శుభసూచికం. గత మ్యాచ్?లో కెప్టెన్ సెంచరీతో అలరించగా, తాజాగా విరాట్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ సిరీస్?తో సీనియర్లిద్దరూ టచ్?లోకి రావడంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్? సోషల్ మీడియాలో తమ ఆనందం షేర్ చేసుకుంటున్నారు. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా కోహ్లీ ఇన్నింగ్స్‌ను ప్రశంసిస్తూ పోస్ట్ షేర్ చేసింది. 'కింగ్ ఈజ్ బ్యాక్' అనే హ్యాష్ ట్యాగ్‌లతో సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఓపెనర్ రోహిత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు హాట్‌స్టార్ వ్యూవర్స్ సంఖ్య 80 లక్షలుగా ఉంది. కోహ్లీ వచ్చిన తర్వాత అకస్మాత్తుగా 1.9 కోట్లకు చేరుకుందని ఓ ఫ్యాన్ పోస్ట్ చేశాడు. మరోవైపు, శ్రేయస్ అయ్యర్ కూడా నిలకడగా ఆడుతున్నాడు. నాలుగో స్థానంలో స్థిరంగా రాణిస్తూ జట్టులో చోటు పదిలం చేసుకుంటున్నాడు. ఈ సిరీస్?లో రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేసి తన ప్రతిభ చాటుకుంటున్నాడు.

ఈ సిరీస్‌లో అయ్యర్ రెండో హాఫ్ సెంచరీ కొట్టాడు. మూడో వన్డేల్లో ఎనిమిది ఫోర్లు, రెండు సిక్సర్‌లతో విరుచుకుపడ్డాడు. 64 బంతుల్లోనే 78 పరుగులు చేశాడు. 122 పరుగుల వద్ద విరాట్ ఔట్? అవ్వగానే అయ్యర్ క్రీజులోకి వచ్చాడు. ఎదుర్కొన్న తొలి బంతి నుంచే ఆధిపత్యం చూపించాడు. ఎడా పెడా బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే 43 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత వేగంగా సెంచరీ దిశగా దూసుకెళ్లాడు. దురదృష్టవశాత్తూ 78 పరగులు వద్ద ఆదిల్? రషీద్ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.




అయ్యర్, గిల్ 93 బంతుల్లో మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. కాగా, తొలి వన్డేలో 59 పరుగులు చేసిన అయ్యర్, రెండో మ్యాచ్?లో 44 రన్స్?తో రాణించాడు. 2023 వన్డే వరల్డ్?కప్ నుంచి నాలుగో స్థానంలో 53.40 యావరేజ్‌తో పరుగులు చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగో స్థానంలో అయ్యర్? 18 ఇన్నింగ్స్‌లలో 114.59 స్ట్రైక్ రేట్‌తో 801 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ఇక ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్ 4 వికెట్లు పడగొట్టగా, మార్క్ వుడ్ 2 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. గస్ అట్కిన్సన్, సాకిబ్ మహమూద్, జో రూట్ తలా ఒక వికెట్ పడగొట్టారు. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో ఉంది. ఇంగ్లాండ్ విజయానికి 357 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో టీం ఇండియా రెండు వికెట్లు కోల్పోయింది. ఇందులో అర్ష్‌దీప్ సింగ్ రనౌట్ కాగా, వాషింగ్టన్ సుందర్ మార్క్ వుడ్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. భారత జట్టులో 3 మార్పులు జరిగాయి. రవీంద్ర జడేజా, మహ్మద్ షమీలకు విశ్రాంతి ఇచ్చారు.

# న్యూజిలాండ్‌కు భారీ ఎదురుదెబ్బ

## గాయం కారణంగా రచిన్ రవీంద్ర దూరం?




ఛాంపియన్స్ ట్రోఫీకి లాకీ ఫెర్గూసన్ దూరం

2025 ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం దగ్గర పడుతుండగా, ఒకరి తర్వాత ఒకరు స్టార్ ఆటగాళ్లు గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి వైదొలుగుతున్నారు. గాయాల కారణంగా ఆస్ట్రేలియా, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాళ్ళు ఐసీసీ టోర్నమెంట్‌లో ఆడడం లేదు. అదే సమయంలో, న్యూజిలాండ్ కూడా పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గాయం కారణంగా న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ కూడా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ఇప్పుడు ఫెర్గూసన్ స్థానంలో కివీ జట్టులో ఎవరికి అవకాశం లభిస్తుందో చూడాలి. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కివీస్ జట్టు ఎంపిక చేసిన 15 మంది సభ్యుల జట్టులో లాకీ ఫెర్గూసన్ ఉన్నాడు.

అయితే, అతను తొడ కండరాల గాయం కారణంగా జట్టుకు దూరమ య్యాడు. దుబాయ్ లో జరిగిన 2025 లీగ్ సందర్భంగా లాకీ గాయపడ్డాడు. అతను షార్జా వారియర్స్ తరపున ఎలిమినేటర్ మ్యాచ్‌లో కూడా పాల్గొనలేదు. అయితే పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో అతను ఆడలేకపోయాడు. ఈ సిరీస్ కోసం అతను కివీస్ జట్టులో కూడా చేరాడు. లాకీ ఫెర్గూసన్ న్యూజిలాండ్ ఉత్తమ ఆటగాళ్ళలో లెక్కించబడ్డాడు. లాకీ వన్డే కెరీర్ అద్భుతంగా ఉంది. అతను 2016 లో న్యూజిలాండ్ తరపున వన్డే అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు, ఫెర్గస్ 65 వన్డే మ్యాచ్‌లు ఆడి 64 ఇన్నింగ్స్‌లలో 99 వికెట్లు పడగొట్టాడు. అతను ఒక ఇన్నింగ్స్‌లో ఒకసారి ఐదు వికెట్లు, రెండుసార్లు నాలుగు వికెట్లు పడగొట్టాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో లాకీ ఎకానమీ 5.68గా ఉంది. న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగు మ్యాచ్‌ల ముక్కోణపు వన్డే సిరీస్ పాకిస్తాన్‌లో జరుగుతోంది.

సూర్య
తెలుగు దిన పత్రిక
గురువారం 13 ఫిబ్రవరి 2025

# దబిడిదిబిడి పాట కొరియోగ్రఫీపై విమర్శలు



'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించలేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా. కానీ, పాట విడుదలయ్యాక సోషల్‌మీడియాలో వచ్చిన విమర్శలు చూసి షాకయ్యా. కొరియోగ్రఫీని ప్రేక్షకులు తప్పుపట్టడానికి కారణం ఏమిటో అంచనా వేయడానికి కూడా సమయం లేకపోయింది. అంతా సడెన్‌గా జరిగిపోయింది. రిహార్సల్స్ చేస్తున్నప్పుడు ఇలాంటి విమర్శలు వస్తాయని మేము అస్సలు ఊహించలేదు. రిహార్సల్స్ క్లిప్స్ విడుదల చేసినప్పుడు ఎలాంటి విమర్శలు రాలేదు' అని ఊర్వశీ రౌతేలా తెలిపారు.

# నన్ను రాజకీయాల్లోకి లాగకండి


## లైలా హీరో విష్వక్ సేన్ పోస్ట్




'లైలా' ప్రీరిలీజ్ వేడుకలో నటుడు పృథ్వీ చేసిన రాజకీయ వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విష్వక్ సేన్, చిత్ర నిర్మాత సాహు గారపాటి ఇప్పటికే క్షమాపణలు చెప్పారు. అయినా 'లైలా'కు వ్యతిరేకంగా ఎక్స్ వేదికగా పోస్టులు మాత్రం ఆగడం లేదు. తాజాగా దీనిపై విష్వక్‌సేన్ మరోసారి స్పందించారు. తనను, తన సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దంటూ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా పాట పోస్టర్‌లను విష్వక్ సేన్ షేర్ చేశారు. 'నా సినిమాకు సంబంధించిన ప్రతి పోస్టర్.. నా సినిమాకు సంబంధించింది మాత్రమే. సినిమాల పోస్టర్స్, పోస్ట్‌లను షేర్ చేసే ప్రతిసారీ రెండుసార్లు ఆలోచించలేను. ఈ ఫొటోలో ఉంది సోనూ మోడల్.. ఫిబ్రవరి 14న మీ ముందుకు వస్తున్నాడు' అని అన్నారు. ఇక ఎక్స్‌లో ట్రెండ్ అవుతోన్న బాయ్‌కాట్ లైలా హ్యాష్‌ట్యాగ్ గురించి మాట్లాడుతూ.. ' నేను ప్రతిసారీ తగ్గను. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జరిగిన దానికి నిన్న మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పాను. అతిగా ఆలోచించొద్దు. ప్రశాంతంగా ఉండండి. మళ్లీ చెబుతున్నాను.. నేను నటుడిని మాత్రమే. నన్ను, నా సినిమాను రాజకీయాల్లోకి లాగొద్దు' అని విష్వక్‌సేన్ చెప్పారు. విష్వక్‌సేన్ హీరోగా దర్శకుడు రామ్‌నారాయణ్ తెరకెక్కించిన చిత్రమే 'లైలా' ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది.


# ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక

## అల్లు అర్జున్‌తో నా ఎనర్జీ సరిపోతుందని వ్యాఖ్య



ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. అలాంటి కథల్లోనే నటించాలనుకుంటా. నేను తెరపై కనిపించినంతసేపు ప్రేక్షకుల దృష్టి నాపై ఉండేలా చేయగలను. అదే సమయంలో ఆ సన్నివేశంలో ఎవరు నటిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోను' అని చెప్పుకొచ్చింది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. విక్కీ కౌశల్, అల్లు అర్జున్, రణ్‌బీర్ కపూర్‌లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా అనిపించిందని తెలిపింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో–స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు. కేవలం పాత్రల గురించి తప్ప ఇతర విషయాలేవీ మాట్లాడుకోం. అంతా ప్రొఫెషనల్‌గా ఉంటాం. చివరిగా విక్కీ కౌశల్ అద్భుతమైన వ్యక్తి. ఇలాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. వాళ్లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది' అంటూ తెలిపింది రష్మిక. మరోవైపు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్‌ఫ్రెండ్', సల్మాన్‌ఖాన్–మురుగదాస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న 'సికిందర్', అలాగే ధనుష్–శేఖర్ కమ్ముల ఫిల్మ్ 'కుబేర' చిత్రాల్లో రష్మిక నటిస్తోంది.

# రామ్‌గోపాల్ వర్మ శారీ టీజర్ విడుదల




టాలీవుడ్ విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ లేటెస్ట్ మూవీ 'శారీ'. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో,ఆర్జీవి–ఆర్వి ప్రొడక్షన్స్ పై ప్రముఖ వ్యాపారవేత్త రవి శంకర్ వర్మ నిర్మిస్తున్నారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ మూవీని పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.కాగా ఈ చిత్రం పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో భాగంగా తాజాగా ఈ రోజు 'శారీ' సినిమాకు సంబంధించిన ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ ఉహించని విధంగా చాలా త్రిల్లింగ్ గా ఉంది. అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి బాగా చూపించారు.కొంత భయంగా కూడా ఉంది. ఇక దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ 'సోషల్ మీడియాలో ఎవరెవరు ముక్కు మొహం తెలియని వాళ్ళతో పరిచయం పెంచుకుని, వాళ్ళ బ్యాక్ గ్రౌండ్ గాని, ఫోర్ గ్రౌండ్ గాని, ఏమి తెలియకుండా నమ్మేయడంతో, ఎదురయ్యే ప్రమాదాలు, భయంకర సంఘటనలు, మనం చాలా చాలా విన్నాం! చూసాం! ఇలాంటి నిజ జీవిత ఘటన ఆధారంగా తీసిన సినిమా ఈ 'శారీ' మూవీ' చెప్పారు. ఇక నిర్మాత రవిశంకర్ వర్మ మాట్లాడుతూ 'మా 'శారీ' చిత్రంలోని టీజర్, 'ఐ వాంట్ లవ్' అండ్ 'ఎగిరే గువ్వలాగా?' అనే రెండు లిరికల్ సాంగ్స్ విడుదల చేసాము. వాటికి సోషల్ మీడియాలో విశేష స్పందన లభించింది. ఈ రోజు ట్రైలర్ మాంగో మీడియా ద్వార తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో విడుదల చేసాము.సినిమా ఈ నెల 28న అన్ని భాషల్లో థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాం తప్పక చూడండి' అంటూ తెలిపారు.

# మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఛాన్స్ లేదు: చిరంజీవి



ఇటీవల మెగాస్టార్ చిరంజీవి తరచూ రాజకీయ వేదికలపై కనిపిస్తున్నారు. ప్రధాని మోదీతో వీడియో కాన్ఫరెన్స్‌లో తదితర విషయాల్లో చిరంజీవి చురుగ్గా ఉండడంతో మళ్లీ ఆయన రాజకీయం వైపు అడుగేస్తారేమో అనుమానం వ్యక్తమవుతున్న తరుణంలో చిరంజీవి స్పందించారు. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. అనుమానాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. జీవితాంతం కళామతల్లి సేవలోనే ఉంటానని చిరంజీవి స్పష్టం చేశారు. సినీరంగానికి సేవలు, ఇతర సేవా కార్యక్రమాల కోసమే రాజకీయ పెద్దలను కలుస్తున్నానని ఆయన చెప్పారు. అంతకు మించి ఏమీ లేదన్నారు. రాజకీయంగా తాను అనుకున్న లక్ష్యాలు, సేవలు నెరవేర్చేందుకు తమ్ముడు పవన్ కల్యాణ్ ఉన్నాడని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'బ్రహ్మా ఆనందం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. 'జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు అతి దగ్గరగా ఉంటా. 'పెద్ద పెద్ద వారిని కలుస్తున్నాడు. ఏంటీ? అటువైపు ఏమైనా వెళ్తాడా?' అని కొందరు సందేహపడుతున్నారు. అలాంటి డౌట్స్ పెట్టుకోవద్దు. కళామతల్లి సేవలోనే ఉంటాను' అని అన్నారు. బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాత మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం' . ప్రియ వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com